సంస్థానాలు:

# వెధవాయకు ఉరిశిక్ష

రచన: రవి

"దేవయ్యా !"

"ప్రభూ !"

---

అటువంటి పూర్వాచార పరాయణికి ఆధునిక ఆదర్శ వాదియగు నరసయ్యకు పెండ్లి అయింది. ఇద్దరూ మొదటిలో అనురాగవంతులే నరసయ్య ఆమెను ప్రస్తుత ప్రపంచానికి తగినట్లు చేద్దామని ప్రయత్ని స్తాడు. కాని ఆమె మూఢత్వానికి చలనంలేదు. అతడు విసుగెత్తుతాడు, ఇటువంటి విషాద మిప్పుడు సంఘపరిస్థితులలో అక్కడక్కడ ఉంది.

ఈ సమస్యా పరిష్కారానికి తగినమార్గం సూచించడానికి బదులు, ఈఫిల్ము వార్తాపత్రిక వేపు చూడడం తప్పు అనుకొని, తన అజ్ఞానంలో తను మునిగి ఉండడమే తనకూ సంఘానికి శ్రేయస్సు అనుకునే కమలకు పోటీగా ఒక విద్యావతిని పెట్టి ఆమెను అపహాస్యానికి పాలుచేసి, కమలకే విజయా న్నిచ్చి స్త్రీవిద్య ఉద్యమానికి కొంతహాని కలిగి స్తూంది. ఫిల్మును చూసి పోయేవాళ్లకు ఈ ఫిల్ము నేర్పిన పాఠమేమిటి? "స్త్రీకి విద్య యెందుకు వార్తాపత్రిక లెందుకు, సంఘాలెందుకు, క్లబ్బులెం దుకు? ఇంటి నాలుగుగోడల మధ్య ఉండి, పతిని దేవుణ్ణి పూజిస్తూ, తన ఇంటిపనులలో తను మునిగి ఉండడమే కాని ఇంకేమీ అవసరంలేదు."

స్త్రీలలో అక్కడక్కడ కొందరు విద్య పొం దినా, తప్పుడు అభిప్రాయాలు కలిగి ఉండి విపరీ తంగా ప్రవర్తించడం కలదు. అటువంటి వారిని వెక్కిరిస్తూ, ఈఫిల్ము వారిని విద్య ఇచ్చే సంస్కా రాన్ని ఆచరణలో మాపుమని ప్రోత్సహించడం ద్వారా కొద్ది ఉపకారంచేస్తూంది. కాని, విద్య పొందికూడా ఉత్తమ ఆదర్శాలుకలిగి విపరీతంగా ప్రవర్తించే అసామాన్యయువతిని విద్యావతియైన స్త్రీకి చిహ్నంగా నిలబెట్టి, ఆమెకు ఇంటిగోడల అవతల ఏమిజరుగుతూందో చూడనని మొండిపట్టు పట్టే మూఢభక్తురాలికి పోరాటం పెట్టి, మూఢభక్తికి విజయా న్నివ్వడంద్వారా ఈఫిల్ము స్త్రీవిద్య, స్త్రీ ఉద్యమాల విలువలమీద అపనమ్మ కాలను సందేహాలను కలిగించి వాటికి హానినే యెక్కువగా చేస్తూంది.

ఇటువంటి ఫిల్ము విద్యావతుల "వ్యక్తిత్వా"న్ని ఏ విధంగా తెలిపాలో తెలియడం లేదు.

"ఎంత అవమానాన్ని భరించి తలెత్తుకొని తిరగ వలసి వచ్చిందోయ్ !"

"ఏమిటా అవమానం మహాప్రభూ !"

"ఇంకా నీకు తెలియలేదా ?"

"లేదు మహాప్రభూ !"

"లేకపోవడ మేమిటోయ్ ! లోకమంతా ఆ విధంగా కోడై కూస్తుంటే..."

"ఏమని ప్రభూ !"

"నేను రాజుని కానటోయ్ !"

"కాక ?"

"తరాజునట"

"అంత మాటన్న లుచ్చా యెవడండీ ! హాఁ యిదె పోయి వాని తెగటార్తును..."

"ఆగవోయ్ ! ఆగు"

"ఇక ఆగనండి"

"ఇంతే కాదోయ్ ! నేను ప్రజలవద్దనుండి గూబలు పిండి శిస్తుదస్తులు వసూలుచేసి విదేశా లలో తగలేస్తున్నానట.

"ఊఁ...తగలేస్తే"

"అదీ కాక నా గుండె రాతిగుండెటోయ్ !"

"మీ గుండెకాయ సంగతి వాళ్ళకెలా తెలిసిం దండీ !"

"అదేనోయ్ ! నిన్నడగడం. నా గుండెకాయ సంగతి వాళ్ళకెలా తెలిసిందో చెప్పు"

"తెలియదు ప్రభూ !"

"తెలియదంటావ్ ! చెప్పు నా గుండె సంగతి వాళ్లకెలా తెలిసిందో చెప్పు..."

"నాకొక్క ఆలోచన తడుతున్నది మహా ప్రభూ !"

"ఏమిటది ?"

"నిరంతరం మీ గుండెకాయ నంటి పట్టుకొని మీ హృదయ భాండాగారాన్నంతా చదివిన మీ అంగరఖా..."

"ఊఁ... అంగరఖా"

"ఆ మడేలుతో అనివుంటుంది."

"వాడు ఊరంతా చాటినాడంటావ్ ! అంతేనా"

"అంతే మహాప్రభూ !"

"కలవు, ఆ వెధవాయకు ఉరిశిక్ష వేద్దాం."